


2015 జనవరి 01

సాగరుడైన తండ్రితో ఒక బ్రాహ్మణ ఆత్మ యొక్క  ఆత్మిక సంభాషణ

స్మృతికి రావలసిన మొదటి విషయము

నేను నా కళ్ళు తెరిచిన మొదటి క్షణం, నేను ఒక ఆత్మ అని భావిస్తాను: నేను మధురమైన ఇంటి నుంచి, ఈ ప్రపంచానికి ప్రకాశం యొక్క వెలుగులు ఇవ్వడానికి వచ్చాను.

నేను ఎవరు?

నేను ఒక బ్రాహ్మణ ఆత్మను. నా జన్మ, బ్రహ్మ ముఖకమలం ద్వారా జరిగింది. ఈ సంకల్పం చేయడం ద్వారానే, నా మనస్సులో స్నేహం యొక్క తరంగాలు వ్యాపిస్తున్నాయి.

నేను ఎవరికి చెందుతాను?

బాబా తో ఆత్మ యొక్క సంభాషణ:

మధురమైన బాబా.. గుడ్ మోర్నింగ్..

నాకు మీ ద్వారా అలౌకిక జన్మ ప్రాప్తించింది. ఈ బ్రాహ్మణ జీవితంలో నాకు కేవలం ఒకే ఒక ఆశ ఉంది. సాగరులైన మీలో లీనమై సాగరం సమానంగా కావాలి.

## అత్మతో బాబా యొక్క సంభాషణ:

మధురమైన పిల్లవాడా..లేచి నాతో కుర్చో...

ఎంతైతే జ్ఞాన సూర్యుని యొక్క కిరణాలు మరియు ప్రకాశం, నీలో పెరుగుతూ ఉంటాయో, అంతే ప్రేమ అనే తరంగాలు నీలో కలుగు ఉంటాయి మరియు నీవు వాటిని అనుభవం చేసుకుంటావు. ఈ కార్యం అమృత వేళ నుంచి జ్ఞాన సూర్యుడు, జ్ఞాన మురళి ద్వారా ప్రారంభిస్తాడు. జ్ఞానం, స్నేహం , సుఖం , శాంతి  మరియు శక్తి యొక్క తరంగాలు, ఈ విశేష సమయమైన అమృత వేళ ఉత్పన్నమౌతాయి.

## ప్రేరణ పొందుట:

నా మనస్సులో భౌతిక అలోచలను తీసివేసి.. మనస్సును శాంతి సాగరుడైన.. బాబా మీద ఏకాగ్రం చేస్తాను... బాబా నుంచి సేవ కొరకు పవిత్రమైన, ప్రేరణ కలిగించే సంకల్పాలను పొందుతున్నాను.

## బాబా నుంచి వరదానములను పొందుట:

సూక్ష్మ వతనంలో నా ఫరిస్తా స్వరూపాన్ని ధారణ చేస్తున్నాను.. బాబా యొక్క ప్రియమైన, పవిత్రమైన మరియు శక్తివంతమైన దృష్టి ద్వారా  బాబా నాకు వరదానాలు ఇస్తున్నారు.

నీవు నీ నిజ స్వరూపాన్ని సదా స్మృతిలో ఉంచుకొని, దివ్యత యొక్క రాయల్టీలో ప్రకాశిస్తున్నావు. అందుకే నీ సాంగత్యం 'పారస మణి' యొక్క

కార్యం చేస్తుంది. అది నీ సాంగత్యంలోకి వచ్చే ప్రతి ఆత్మకు, గోల్డెన్ లైట్ యొక్క ప్రకాశం అందిస్తుంది.

బేహద్ సూక్ష సేవ (చివరి 15 నిమిషాలు..)

నేను పై వరదానాన్ని దాతగా అయ్యి ఈ ప్రపంచానికి ఇస్తున్నాను. నేను ఈ వరదానాన్ని బాబా నుంచి తీసుకుని ఈ మొత్తం ప్రపంచానికి, నా శుభ సంకల్పాలతో బహుమతి రూపము లో ఇస్తున్నాను... నా ఫరిస్తా స్వరూపంలో ఈ భూప్రపంచాన్ని చుట్టి వస్తూ ఆత్మలందరికి ఈ వరదానాన్ని ఇస్తున్నాను.

నిద్రకు ఉపక్రమించే ముందు:

నేను శబ్దానికి అతీతమైన స్తితిలో స్తితమౌతున్నాను. నేను మానసికంగా కాని, భౌతింగా కాని ఎవరికీ ఆకర్షితం కాలేదు కదా అని పరిశీలించు కుంటున్నాను. నేను ఎవరితోనైన అగౌరవంగా ప్రవర్తించానా? అని చెక్ చేసుకుంటున్నాను. ఒక వేళ అలా చేసి వుంటే బాబాకి చెబుతున్నాను. ఏవైనా భౌతిక ఆకర్షణలకు లేదా స్వార్ధ ప్రయోజనాలకు లోను కాలేదు కదా? నేను చేసిన కర్మలను చార్ట్ లో రాసి 30 నిమిషాల యోగం ద్వారా ఆ కర్మల యొక్క ప్రభావాన్ని తొలగిస్తున్నాను. నేను శుద్ధమైన మరియు నిర్మలమైన హృదయంతో నిద్రిస్తాను.